

మహదేవపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



మల్హర్ : రుద్రారంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# సీఎం కేసీఆర్ కృషితోనే రాష్ట్రం అభివృద్ధి

- బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం
- మ్యానిఫెస్టో, అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తున్న పార్టీ శ్రేణులు

మహదేవపూర్, నవంబర్ 5 : సీఎం కేసీఆర్ కృషితో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో గ్రామాల్లో ఎన్నికల ప్రచారం జోష్‌గా కొనసాగుతున్నది. ఆదివారం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గడపగడపకూ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో, ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. మ్యానిఫెస్టో ప్రతులను ప్రజలకు పంపిణీ చేశారు. బీఆర్ఎస్‌కు ఓటెయ్యాలని అభ్యర్థించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కరిస్తున్న బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్‌రావు, సర్పంచ్ శ్రీపతిబాపు, ఆర్బీఎస్ మండల అధ్యక్షుడు లక్కామ్మరెడ్డి, డివిజన్ మహిళా అధ్యక్షురాలు గీతాబాయి, ఎంపీటీసీలు పద్మా ఓదెలు, బీ జయశ్రీ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పీ మనోహర్, అన్కారీ ప్రభాకర్, మహిళా మండల అధ్యక్షురాలు ఓడేటి స్వప్న, బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు రామయ్య, తారా చందు, పట్టణ అధ్యక్షుడు కే శేఖర్, కాళేశ్వర ఆలయ మాజీ చైర్మన్ వెంకటస్వామి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బాపురావు, యూత్ మండల అధ్యక్షుడు అలీంఖాన్, పట్టణ అధ్యక్షుడు ఆర్ రాజశేఖర్, బీఆర్ఎస్ నాయకులు చిటికేసి శ్రీనివాస్, ఇబ్రహీం, కడార్ల శంకర్, పీ మధూకర్, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**మల్హర్‌లో..**

మల్హార్ : మండలంలోని రుద్రారం, కొండంపేట చిన్నతూండ్ల, తాడిచర్ల, కొయ్యూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు విస్తృతంగా ప్రచారం చేశాయి. పార్టీ మ్యానిఫెస్టోను వివరిస్తూ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌కు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అభివృద్ధి, సంక్షేమం పుట్ట మధూకర్ తోనే సాధ్యమవుతాయన్నారు. పుట్టలింగమ్మ చారిటబుల్ ద్వారా ప్రజలకు అనేక సేవలు అందిస్తున్న విషయం గుర్తు చేశారు. అధికారం కోసం ఆరాటపడే కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. మంథని గడ్డపై గులాబీ జెండాను ఎగురవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ఆడ్దూరి కుమారస్వామి, ధనలక్ష్మి నారాయణ సర్పంచ్ బుడిగె వెంకటేశ్, పీ రాము, పెద్ద లింగయ్య, బూడిద వెంకస్వామి, రేగటి ఆశోక్, ఆకుదారి స్వామి, బూర్ల రజయ్య, మడిపోసు వెంకటస్వామి, అప్పల కొమురయ్య యాదవ్, నవ్వుల సంపత్, మంద ప్రవీణ్, పీ వెంకటేశ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## బీఆర్ఎస్‌లో చేరికలు

పలిమెల, నవంబర్ 5 : మండలంలోని లెంకలగడ్డ గ్రామానికి చెందిన కాంగ్రెస్‌కు చెందిన మాజీ సర్పంచ్ చిడం ముత్తయ్య, వార్డు మెంబర్ లింగి మధుకర్‌తో పాటు 15మంది కార్యకర్తలు ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పలిమెల, మహదేవపూర్ మండల అధ్యక్షులు జవ్వాజి తిరుపతి, లింగంపల్లి శ్రీనివాసరావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ..మంథని నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అగ్గు శ్రీనివాస్, ప్యాక్స్ డైరెక్టర్ లిగంపల్లి మాధవరావు, కాటారం ఏఎంసీ మాజీ డైరెక్టర్ బొంపెల్లి సత్యనారాయణ, మడప నాగయ్య, ప్రశాంత్, నయీం తదితరులు పాల్గొన్నారు.



సర్పంచ్ రాజేశ్వరి కుటుంబాన్ని పరామర్శిస్తున్న పుట్ట మధూకర్

## బాధితులకు పరామర్శ

మల్హార్, నవంబర్ 5 : మండలంలోని ఇప్పలపల్లి, గాధంపల్లి గ్రామాల్లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాలను ఆధివారం బీఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే ఆభ్యర్థి పుట్ట మధూకర్ పరామర్శించారు. మృతుల చిత్రాపటాల వద్ద నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, ఆర్బీఎస్ మండల అధ్యక్షుడు, గోనె శ్రీనివాస్‌రావు, సర్పంచ్‌లు అడ్డూరి కుమారస్వామి, మమతా నర్సయ్య, సిద్ధి లింగమూర్తి, విజయా నాగేశ్వర్‌రావు, నాయకులు వాల యాదగిరిరావు, చేప్యాల రామారావు తదితరులు పాల్గొన్నారు.

**కాటారంలో..**

కాటారం : మండలంలో బాధితులను ఆదివారం జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. అలాగే పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో వల్సా భాగ్యలక్ష్మి మృతదేహానికి శ్రీహర్షిణి పూలమాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆమె వెంట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## వాహనాల తనిఖీ

వాజేడు, నవంబర్ 5 : మండలంలోని వెంకటాపురం రహదారిపై ఆదివారం ఎస్సై చావాళ్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీ చేశారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంతో పాటు వివిధ ప్రాంతాలకు వచ్చిపోయే వాహనాలను సోదా చేశారు. అనుమానితులను ప్రశ్నించి అనుమతి పత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించారు.



ఎన్నికైన సినిమా నిర్మాణ కమిటీ సభ్యులు

## 'దొడ్డి కొమురయ్య' నిర్మాణ కమిటీ ఎన్నిక

ములుగురూరల్, నవంబర్ 5 : దొడ్డి కొమురయ్య సినిమా నిర్మాణ కమిటీని ఆదివారం ములుగులో ఎన్నుకున్నారు. కమిటీ చైర్మన్‌గా ముంజాల భిక్షపతి గౌడ్, వైస్ చైర్మన్‌గా అన్న మోహన్‌కుమార్, కన్వీనర్‌గా రాజ్‌కుమార్, కోకన్వీనర్‌గా గూడెల్లి ఓదేలు, కమిటీ సభ్యులుగా బాలుడు ఐలయ్య, ఈకల ధనుంజయ్, ఎం సదానందం, కోరె రవి, ఎంఎం మునీర్‌ఖాన్, జంపాల సత్యనారాయణ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు గొరిగె నరసింహ మాట్లాడుతూ తెలంగాణ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జీవిత చరిత్రపై సినిమా రావడం హర్షణీయమన్నారు. దర్శకుడు ఎం సేనాపతి, జంపాల రవీందర్, వేల్పుగొండ రఘువీర్, గుంటి దేవేందర్, హుస్సేన్, కుమార్‌యాదవ్, పీ ప్రభాకర్, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మూఢ నమ్మకాలు వీడాలి : సీఐ బాబురావు

గార్ల, నవంబర్ 5 : మండల పరిధిలోని కోట్యా నాయక్ తండాలో ఎస్పీ ఆదేశాల మేరకు ఆదివారం గార్ల పోలీసుల ఆధ్వర్యంలో మూఢ నమ్మకాలను వీడాలని అవగాహన కల్పించినట్లు సీఐ బాబురావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళా బృందం గుడుంబా తయారీ, సైబర్ నేరాలు, అసాంఘిక కార్యక్రమాలు, బాల్య వివాహాలు, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి నేరాలకు పాల్పడ కూడదని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలని సీఐ కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ బాబురావు



నినాదాలు చేస్తున్న బీసీ సంఘాల నాయకులు

## పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు వాసు యాదవ్
- బీసీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలి

పలిమెల, నవంబర్ 5 : బీసీ అభ్యర్థి పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు వాసు యాదవ్ కోరారు. ఆదివారం మండలంలోని పంకెన గ్రామంలో బహుజన సేన బీసీ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీసీలు పుట్ట మధూకర్‌కే ఓటు వేసి గెలిపించాలన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఇన్‌చార్జి విజయగిరి సమ్మయ్య, ప్రసాద్, కృష్ణయ్య యాదవ్, రంజిత్, తిరుపతి, కిష్టయ్య, వెంకటి, మహేశ్, శ్రీను, సడవళి ప్రశాంత్, దేవేందర్, రాజు, శేఖర్, మనోజ్, కమలాకర్, రమేశ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

## కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

పలిమెల, నవంబర్ 5 : మంథనిలో ఈ నెల 7న జరిగే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..పలిమెల మండలం నుంచి సభకు అధిక సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల నాయకులు ప్రజలు భారీ సంఖ్యలో తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.



బియ్యం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## బియ్యం అందజేత

గణపురం, నవంబర్ 5 : మండల కేంద్రానికి చెందిన కడాసుల లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం బీఆర్ఎస్ నాయకులు మృతుడి కుటుంబానికి క్వింటాల్ బియ్యం అందజేశారు. భూపాలపల్లి ఏఎంసీ చైర్మన్ లక్ష్మీనరసింహారావు, సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, ఎంపీటీసీ ఎం శివశంకర్ గౌడ్, నాయకులు గుర్రం తిరుపతి, కిష్టస్వామి, సాంబయ్య, జన్నయ్య, వెంకటేశ్వర్లు, చింటు, స్వామి, రవీందర్, రామకృష్ణ, సురేశ్, హఫీజ్ పాల్గొన్నారు.

## చెక్‌పోస్ట్ పరిశీలన

జఫర్‌గఢ్, నవంబర్ 5 : మండంలోని నల్లబండ సమీపంలో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్టును తహసీల్దార్ ఆంజనేయులు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వర్తిస్తున్న సంబంధిత అధికారులు, పోలీసులకు పలు సూచనలు ఇచ్చారు. డబ్బులు, బంగారం, మద్యం అక్రమంగా తరలించకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. సంబంధిత అధికారులు ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని సూచించారు. ఆర్ఐ అనిల్ బాబు, పోలీస్ అధికారులు ఉన్నారు.